RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 163 పేజీలు: 08 శుక్రవారం28 నవంబర్ 2025

# అభివృద్ధిని ప్రతిబింబించేలా

## తెలంగాణ రైజింగ్-2047

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రైజింగ్- 2047 పాలసీ డాక్యుమెంట్ పై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పాలసీ డాక్యుమెంట్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులను సీఎం రేవంత్ సూచించారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్ లో కనిపించాలని ఆదేశించారు.





# విజయ్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే

## 9సార్లు ఎమ్మెల్యే, 5సార్లు మంత్రి

ప్రజా గొంతుక డెస్క్ నవంబర్ 27నాడు టీవీకే పార్టీ అధినేత విజయ్‌తో భేటీ అయ్యారు. దళపతి విజయ్‌తో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. అనంతరం టీవీకేలో చేరారు. సెంగొట్టయన్ మెడలో కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం టీవీకే అధినేత విజయ్ ఎమ్మెల్యే సెంగొట్టయన్‌కు కీలక పదవి కట్టబెట్టింది. టీవీకే చీఫ్ ఆర్గనైజర్ పదవి బాధ్యతలు అప్పటించారు.తమిళనాడు రాజకీయాల్లో అత్యంత ప్రభావితమైన నాయకుల్లో ఒకరిగా నిలిచారు.9 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 45 ఏళ్లపాటు ఏఐఏడీఎంకే పార్టీలో కొనసాగారు. ఏఐఏడీఎంకేలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయన పార్టీ ప్రచార రూపకల్పన చేసిన కీలక వ్యూహకర్తగా గుర్తింపు ఉంది.

# అబద్దాలకు అంబాసిడర్ కేటీఆర్

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూమంత్రి సీతక్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు.అబద్దాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు.



# కోర్టు ఏం మ్యాజిక్ చేయగలదు?

ప్రజా గొంతుక డెస్క్ కాలుష్యం విషయంలో కోర్టు ఏం మ్యాజిక్ చేయగలదు.. అని ఈ సందర్భంగా న్యాయస్థానం ప్ర శ్నించింది. ‘ఒక న్యాయస్థానం ఏం మా యా జాలం చేయగలదు? ఢిల్లీ-ఎన్సీఆర్ కు ఇది ప్రమాదకరమని తెలుసు. అయితే పరిష్కారం ఏమిటనేది ఇక్కడ ముఖ్యం. దీనికి గల కార ణాలను గుర్తించాలి.








# ర్యాపిడోతో జత కట్టిన ఏపీ సర్కార్

ప్రజా గొంతుక డెస్క్ మూడు నగరాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల్ని ప్రజలకు చేరువ చేసేందుకు ప్రముఖ క్యాబ్ ల సంస్థ ర్యాపిడోతో ఒప్పందం చేసుకుంది. సీఎం చంద్రబాబు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏపీలో పర్యాటకులకు రాష్ట్ర అందాలను మరింత చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాపిడో సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా ‘డ్రైవర్-కం-గైడ్’ విధానాన్ని ఏపీ పర్యాటక శాఖ ఆవిష్కరించింది

# తెలంగాణలో గో సంరక్షణ ప్రభుత్వం పాలసీ

ప్రజా గొంతుక డెస్క్ మూగజీవాలకు జరిగే నష్టాన్ని నివారించడానికి మంత్రిగా కాకుండా మానవత్వంతో పని చేస్తానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.స్వార్థపూరిత జీవనాలు గడుపుతున్న సమయంలో నోరులేని మూగ జీవాల కోసం పని చేయడం గొప్ప విషయమని, కొంత సహాయం చేసి గొప్పగా చెప్పుకొని సోషల్ మీడియాలో వారంతా చేస్తున్న పని గొప్ప విషయమని కొనియాడారు. గ్లోబల్ వార్మింగ్, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవ జాతితో పాటు జంతు జాతి కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మూగజీవాల కోసం తెలంగాణ గో సంరక్షణ పేరుతో ప్రభుత్వం పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం28 నవంబర్ 2025

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేయాలి.



( మునుగోడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు నర్సింగ్ యాదవ్).(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ,మునుగోడు ):ఒక బీసీ నేతను చంపేస్తానంటూ. మరో బీసీ నేతకు ఎవడిచ్చాడు పదవి అంటూ. బీసీల వ్యతిరేక కి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కడుపులో ఉన్న విషయాన్ని వెళ్లకడం జరిగింది. బీసీ సంఘాల నేతలు అగ్రవేషాలతో రగిలిపోతున్నారు. నల్గొండ జిల్లాకు డిసిసి అధ్యక్ష పదవి బీసీ నేత అయిన పున్న కైలాస నేతను నియమించడంతో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నా నేతకి ఇవ్వకుండా బీసీ నేతకు ఎలా ఇచ్చారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. ఒక బీసీ నేతకు డిసిసి పదవి బాధ్యత అప్పచెప్తే వెంకటరెడ్డికి కడుపు జీర్ణించుకోలేకపోయారు. నన్ను తిట్టిన వాడికి పదవి ఎట్లా ఇస్తారు అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మరో బీసీ నేత కరుడుగట్టిన తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ చంపేస్తానని హెచ్చరికలు చేయడంతో సాక్షాత్ వీడియోలు వెంకటరెడ్డి మాటల్లోనే కనిపించింది. ఈ మేరకు కోమటిరెడ్డి చర్యలను ఖండిస్తూ బహుజన సంఘ నేతలు మంత్రి కోమటిరెడ్డి పై అగ్రవేషలతో సోషల్ మీడియాలతో సెటర్లను వేస్తున్నారు .ఒక బీసీ నేత కనీసం పార్టీ పదవికి హరుడు కాదా, ఒక రెడ్డి మాత్రమే అరుడ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు అనుకుంటే మంత్రి పదవికి మీకేమి అర్హత ఉందంటూ వెంకటరెడ్డికి బహుజన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంకట్ రెడ్డిచేసిన వ్యాఖ్యలు ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంఘాల రక్తం మరిగిపోయేలా ఉన్నాయని ఒక ప్రకటనలో పేర్కొంటున్నారు. మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు వచ్చి మాటలు వెనుకకు తీసుకోకపోతే సరైన సమాధానం చెప్పడం జరుగుతుంది .నువ్వు కోన్ కిస్కాగొట్టం గాడివా అనిబహుజన సంఘ నేతలు మండిపడ్డారు . అధికారం నీ ఒక్కడిది కాదు, రాష్ట్ర మంత్రులతో మాట్లాడి నల్గొండ డిసిసి పదవి పున్న కైలాస నేతకు అప్పజెప్పడం జరిగింది. ఏమాత్రం మనిషివైనా చీము నెత్తురు నీలో ప్రవహిస్తే ఫస్ట్ మంత్రి పదవికి రాజీనామా చెయ్యి లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిన్నుఎక్కడ కూడా తిరుగనీయకుండా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల సత్తా ఏమిటో రుచి చూపిస్తామంటూ మునుగోడు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులునర్సింగ్ యాదవ్ హెచ్చరించారు.



# కల్లూరు మండలం ఏఐసీసీ కమిటి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం జిల్లా కల్లూరు లో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హెూలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ గారు రానున్నారు. ఈ సభలకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారికి ఏఐసీసీ మండల కమిటీ ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రెవ తేళ్ల ఎబినేజర్ గారు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్ గారు, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి,ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పాల్గొన్నారు.



# ధర్మసాగర్‌లో ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఎడ్యుక్వెస్ట్ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యా పరిశోధక సంస్థ, తెలంగాణ ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎడ్యుక్వెస్ట్ ప్రతిభ పోటీలు శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో నిర్వహించారు.ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్లభాషపై ప్రావీణ్యత అనేది అవసరమైందని, విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలాభివృద్ధి కోసం ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నాలుగు దశల్లో ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలుగా ఉపాధ్యాయులు ప్రీతి, పద్మ వ్యవహరించారు. ఉపాధ్యాయులు రవీందర్, రాజులు న్యాయనిర్ణేతలుగా పనిచేశారు.విజేతలుగా ఒలింపియాడ్ జూనియర్స్ జ్యోషిక (సాయిపేట)ఒలింపియాడ్ సీనియర్స్ సాత్విక (నారాయణగిరి)ఎడ్యుక్వెస్ట్ జూనియర్స్ శరణ్య (దేవునూరు)ఎడ్యుక్వెస్ట్ సీనియర్స్: జాహ్నవి (తాటికాయలు)విజేతలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు....



# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు తరలిన సిద్ధార్థ గురుకులం విద్యార్థులు .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 నవంబర్ 2025. చెన్నారావుపేట మండల కేంద్రంలోని , సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు గురువారం తరలి వెళ్లారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి పాఠశాలలో ఈరోజు నుండి మూడు రోజులపాటు ( 27 , 28 , 29 నవంబర్ , 2025 వరకు ) జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన కోసం , ఎగ్జిబి ట్ లతో 12 మంది విద్యార్థులు ప్రదర్శన నిమిత్తం వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అందం కరుణాకర్ రెడ్డి. గైడ్ టీచర్లు దామెర గణేష్ , నామాల సృజన ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని కె . వర్షిత ఎంపిక .




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 నవంబర్ 2025. హనుమకొండ లోని ప్రాక్టీసింగ్ హైస్కూల్లో నవంబర్ 16వ తేదీన వరంగల్ డిస్టిక్ ఖో ఖో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి జూనియర్స్ ఖో ఖోఎంపిక పోటీలలో జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కె. వర్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీ జయ గారు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు మెదక్ జిల్లాలోని పటాన్ చెరువులో నవంబర్ 28 వ తేదీ నుండి నవంబర్ 30 వరకు జరుగుతాయని, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత శశిధర్, సంతోష్ కుమార్ , మొగిలి ఉదయ్ కుమార్ , రామకృష్ణ , సతీష్ , రమాదేవి , సుందర్, క్రాఫ్ట్ టీచర్ ఇందిరా మరియు పలువురు విద్యార్థినీని అభినందించారు.

# వైనాల సాంబయ్య పార్థీవదేహానికి నివాళులర్పించిన వయోజన వృద్ధుల సంఘం సభ్యులు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 నవంబర్ 2025. చెన్నారావుపేట మండల వయోవృద్ధుల సంఘ సభ్యుడు శ్రీ వైనాల సాంబయ్య రాత్రి ( 26 నవంబర్ 2025 ) అనారోగ్యంతో పరమపదించినారు. వారి పార్థివ దేహానికి వయోవృద్ధులు పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, వరంగంటి మల్లయ్య, కుమారస్వామి,కృష్ణమూర్తి, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణయ్య, అడుప సత్తయ్య , పత్తి సంజీవరెడ్డి, తడుక నర్సయ్య, సిద్దె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి నవంబర్ 27) గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ హవేలీ గన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో రేగోడు, శంకరంపేట ఆర్, అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మాజి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి







ప్రజా గొంతుకన్యూస్ దుగ్గొండి సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నల్లబెల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుగ్గొండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూబీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో మరియు కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 17 శాతం రిజర్వేషన్ కూడా నేడు బీసీలకు ఇవ్వలేదుగత రెండు సంవత్సరాలుగా గ్రామాలను అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు లేదు..కేసీఆర్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి గ్రామాల అభివృద్ధి జరిగిందిమన నర్సంపేట నియోజకవర్గం లో బలహీనవర్గాలకు 54 శాతం సర్పంచ్లను, ఎంపీటీసీలను, జడ్పీటీసీ లను,సహకార సంస్థ చైర్మన్, లను చేసింది బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్లు అంత డ్రామా పాత పద్ధతిలోనే పాత రిజర్వేషన్ ప్రకారం ఓట్లు పెట్టాలని కోర్టు చెబితే బీసీలకు కొన్ని మండలాలలో ఒక్క స్థానం కూడా ఇవ్వలేదు లేదు...కాంగ్రెస్ పార్టీ పైన బీసీలు అంతా ఆగ్రహంతో ఉన్నారు ఆగ్రహంతో ఉన్నారు యూరియా బస్తా దొరకక రైతులు అరి గోసపడ్డారు...స్థానిక నాయకులు కానీ,అధికార పార్టీ ఎమ్మెల్యే గాని ఒక్కరు కూడా పట్టించుకోలేదు , ఫోన్ చేసి ఒక లారీ కూడా అదనంగా తెప్పించ లేదు ప్రజలను రైతులను రోడ్లమీదకి లాగింది కాంగ్రెస్ పార్టీ అన్ని పథకాలు రైతుల ముందు ప్రవేశపెట్టింది కేసీఆర్ ప్రభుత్వం రైతులకు నష్టం జరిగితే ప్రతి ఇంటింటికి నష్టపరిహారం అందించింది కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఆశించిన దిగుబడి రాలేదు మన ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటల పరిశీలన అని హెలికాప్టర్లో వచ్చాడు, హనుమకొండ కలెక్టరేట్లో దిగిండు, అరగంట ఫోటోలకు వీడియోలకు ఫోజులిచ్చిండు, తిరిగి ప్రయాణమై వెళ్ళిపోయాడు, పైసా నష్టపరిహారం ఇచ్చే దిక్కులేదు ఆనాడు 33 శాతం మాత్రమే లోబడి కూడా ఉంటే నష్టపరిహారం అందించి రాజకీయాలను పక్కకు పెట్టి రైతుబిడ్డగా , ఆనాడు మీ బిడ్డగా, నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, కెసిఆర్ గారు జ్వరంతో ఉన్నప్పుడు ఉగాది పండుగ నాడు దుగ్గొండి మండలం పంట చేనులలో నష్టపోయిన పంటను చూపించి రైతులను ఓదార్చింది బిఆర్ఎస్ పార్టీ మంత్రులు వాళ్ళు హెలికాప్టర్ లోనే తిరుగుతారు కలెక్టర్ ఆఫీస్ కి వస్తారు, ఎమ్మెల్యే రైతుల గురించి మాట్లాడడు రైతుల గురించి మాట్లాడే వాళ్లు అధికార పార్టీ నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లాలలో మరియు నర్సంపేటలో ఒక్కరు కూడా లేరు...ఏ రైతైన 50 శాతం సబ్సిడీ ఇచ్చేటువంటి కంకి కోసే కొడవలి నుంచి మొదలు పెడితే 25 లక్షల హార్వెస్టర్ కి కూడా 50% పథకాన్ని మన కెసిఆర్ గారి ప్రభుత్వంలో 75 కోట్ల రూపాయలతో వ్యవసాయ యాంత్రికరణ పథకం తీసుకురావడం జరిగింది నర్సంపేట నియోజకవర్గం రైతుల కొరకు 15 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయితే 60 కోట్ల రూపాయలు మునిగిపోయాయిదొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పుణ్యాన రైతులకు మన ప్రాంతానికి వచ్చినటువంటి బహుమానం ఇదిరైతుల పరంగా పాలన పడిపోయింది పంటల ధరలు దిక్కులేదు, అందులో ప్రధానంగా ఐకెపి గ్రూపులకు ఇవ్వాలని వివో సంఘాలకు ఇవ్వాలని ఊర్లో ఉన్న మహిళలందరికీ లబ్ధి చేకూరుతుందని ,కమిషన్ వచ్చే కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తున్నారు ఎన్ని వేలమంది మహిళలు ఆర్థికంగా నష్టపోతున్నారనేది ఒకసారి ఆలోచించాలి ప్రతి మహిళకు నెలకు 2500 అని చెప్పారు, కాంగ్రెస్ బాకీ కార్డు మన ఇంటింటికి పంచాం, మళ్లీ వస్తది బాకీ కార్డు, పోల్ చిట్టికి అంటించి ప్రతి ఇంటింటికి, అక్క చేతుల రైతన్న చేతుల, నిరుద్యోగ తమ్ముళ్ల చేతుల, వికలాంగుల సోదరుల చేతుల, రైతన్నల చేతుల పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున కోరుతున్నాను...ఈ కార్యక్రమంలో మాజీ వైస్ జెడ్పీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ,మాజీ పాక్స్ చైర్మెన్లు,నియోజకవర్గ యూత్ కన్వీనర్,క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు,అన్ని గ్రామాల పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## యువతకు , మేధావులకు , కల్మషం లేకుండా సేవ చేసే వారికి అవకాశం కల్పించండి - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 నవంబర్ 2025.యువతకు, మేధావులకు, కల్మషం లేని వారికి రాజకీయాల్లో పాల్గొనే అవకాశం ఇవ్వాలని , రాజకీయాలు కల్మషం చెందాయని, చదువుకున్న వారికి , పలుకుబడి ఉన్న వారికి, గ్రామాలలో అన్ని వర్గాలకు సరైన గౌరవం ఇవ్వాలని,గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట మున్సిపాలిటీలో 18 మంది కౌన్సిలర్లు గెలిచారని, 18 మంది కౌన్సిలర్లలో 13 మంది కి వివిధ కులాలకు చెందిన వారికి అవకాశం కల్పించామని , అంకితభావం గల కార్యకర్తలే పార్టీకి ముఖ్యమని , టిఆర్ఎస్ను అభిమానించే వారే కెసిఆర్ ని ఇష్టపడతారని , బీ ఆర్ ఎస్ కు అన్ని వర్గాల ప్రజల ఆదరణ ఉందని , గెలిచే వాతావరణం ఉందని,ప్రతి బాధ్యతగల కార్యకర్త , నాయకుడు పోటీలను తగ్గించి విజయం మీద పట్టు సాధించాలని కోరుతున్నాను.

ఇట్లు
మీ
పెద్ది సుదర్శన్ రెడ్డి
( నర్సంపేట మాజీ శాసనసభ్యులు ) .



## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

జగిత్యాల జిల్లా నవంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గురువారం రోజున అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ లలిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ఎంతో బలవర్ధకమైనని బాలింతలు గర్భవతులు, పిల్లలకు పోషక విలువలు పెంపొందించడంలో అంగన్వాడి కేంద్రాలు అందించే ఆహారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా రజిత మరియు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## బాల్యవివాహాలపై యువతను చైతన్యవంతులను చేయండి!

అపర్ణ మేడం దిశానిర్దేశంప్రభుత్వ జూనియర్ కళాశాల అవగాహన సదస్సు సందడిషాద్‌నగర్, నవంబర్ 27 (ప్రజా గొంతుక)బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బృహత్తర అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర శిక్షణ మండలి సభ్యురాలు అపర్ణ మేడం ముఖ్య అతిథిగా హాజరై యువతలో చైతన్యం నింపేందుకు స్ఫూర్తిదాయక పిలుపునిచ్చారు.ఆమె మాట్లాడుతూ "బాల్యవివాహాలు సమాజ పురోభివృద్ధికి పెను అడ్డంకి. ఇవి బాలబాలికల భవిష్యత్తును చీకట్లో ముంచేస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ఈ దురాచారం దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించాలి. చట్టాలు, ఆరోగ్య పరిణామాలు, విద్యాహక్కు, బాల్య హక్కులపై యువతకు స్పష్టమైన దిశానిర్దేశం చేయాలి" అని ఆమె ఆదేశించారు.సదస్సులో హైదరాబాద్ శిశు సంక్షేమ సంఘ సభ్యురాలు ప్రమోద మేడం, ఆశోత్ర సంస్థ అధికారి నాగరాజు, అవా రాష్ట్ర సమన్వయకర్త ఆనంద్, కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి, కార్పొరేటర్ ఉమా రమేష్, జీహెచ్ఎమ్‌సీ వైద్యురాలు హేమలత, న్యాయ పరిరక్షణ అధికారి రఫియా భాను, జిల్లా శిశు రక్షణ బృందం సభ్యులు జయభాస్కర్, రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.పద్మ, రఘు, శోభ, మహేష్, అనూషతో సహా భారీ సంఖ్యలో విద్యార్థులు, యువకులు, యువతులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ అవగాహన సదస్సు షాద్‌నగర్ ప్రాంత యువతలో బాల్యవివాహ నిర్మూలనపై కొత్త ఉద్యమానికి బీజం వేసినట్లయింది.




## గొల్లపెల్లి మండలంలో భీమా చెక్ అందజేత

జగిత్యాల జిల్లా నవంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాపల్లి గ్రామానికి చెందిన కళ్లపల్లి హరీష్ అనే వ్యక్తి మండల కేంద్రం లోని యూనియన్ బ్యాంకు ఖాతా ద్వారా కేంద్ర ప్రభుత్వం బీమా పతక మైన ప్రధానమంత్రి జీవన జ్యోతి ( జె జె బీ వై ) భీమా యోజన నమోదు చేఇంచు కున్నాడు. దురదృష్టవశతు ఇటీవల మరణించడం జరిగింది. కుటుంబ సభ్యులు సంబంధిత పత్రాలను బ్యాంకు వారికి సమర్పించగా, భీమాకు సంబంధించిన రెండు లక్షల రూపాయలను ఈరోజు బ్యాంకు మేనేజర్ నామిని కల్లేపల్లి గౌతమికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ అవినాష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫెల్సి మధు సుధన్, సీయేఫెల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాలతో బీకేఆర్ ఫౌండేషన్ సేవలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 27 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలోదుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిలాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద మద్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ వైద్య బృందం చే గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిలాపూర్లో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు.పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు.నేటి సమాజానికి మెడికవర్ హాస్పిటల్ లాంటి సంస్థలు ఎంతో ఉపయోగకరమని సూచించారు.వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తం చేశారు.అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు తన వంతు కృషి చేస్తున్నానని తెలియజేశారు.అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ రెడ్డీ , కావాలి గణేష్ , ప్రేమ్ కుమార్ , షఫీ , రాము యాదవ్ , గజా , లింగం గౌడ్ , ఎరువ ప్రదీప్ రెడ్డి, సతీష్ రెడ్డి, వినోద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నవీన్ రెడ్డీ, ప్రదీప్ రెడ్డీ, పులి రాజా కోటి, జోసెఫ్ రెడ్డీ, బాలరాజ్ రెడ్డి, అశోక్ రెడ్డీ, జైపాల్ రెడ్డి,కాలనీ వాసులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

అంగరంగ వైభవంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు.ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యను బోధించడం అభినందనియమని అన్నారు.అదేవిధంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆటపాటలతో జరుపుకోవడం జరిగిందని అన్నారు.నేటి బాలికలే రేపటి పౌరులని విద్యార్థులు చిన్నప్పటి నుండి పట్టుదలతో కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలి అన్నారు.అదేవిధంగా పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ చదువు మీద ఎక్కువ ధ్యాస పెడుతూ పెద్దయ్యాక వారు అనుకున్నా గమ్యాన్ని చేరాలని సూచించారు.మీరు ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేస్తూ మీ తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకొని రావాలని తెలిపారు.కష్టాన్ని ఇష్టపడి ఇష్టాన్ని కస్టపడి చదివినప్పుడే జీవితంలో మీరు అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని సూచించారు.స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యా బోధన చేసిన ఉత్తమ చిన్నారి ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

## బీసీలనుమోసంచేసిన కాంగ్రెస్ పార్టీ



సాయిని యాదగిరి బీసీ సంఘం మండల అధ్యక్షులు వలిగొండ నవంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి అన్నారుబీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో మరియు కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 17% రిజర్వేషన్ కూడా నేడు బీసీలకు ఇవ్వలేదు అని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలను అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలో ఓటు అడిగే హక్కు లేదన్నారు కాంగ్రెస్ పార్టీ పైన బీసీలు అంత ఆగ్రహంతో ఉన్నారని ఆయన అన్నారు

## బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి సిపిఎం మద్దతు




ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ స్థానిక ఎన్నికల్లో బోనకల్ గ్రామపంచాయతీ జనరల్ మహిళలకు కేటాయించడం జరిగింది. బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ సతీమణి బానోత్ జ్యోతి టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి జ్యోతి కి బోనకల్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ పూర్తి మద్దతు గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖకు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు సిపిఎం నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.



## బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు బీజేపీ పార్టీలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుండబోయిన తిరుపతి గారు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ గారి అధ్యక్షతన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి,మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి గౌడ్,ఆసరవెల్లి గ్రామ పార్టీ నాయకులు హుసేన్,కిషన్,సుమన్,వీరన్న,స్వామి,రాజకుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన భానోత్ కొండ

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మంద గోపాలరావు - రోషమ్మ దంపతుల ఏకైక కుమారుడు నాగకృష్ణ- సింధుజా ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు బానోత్ కొండ వారి సతీమణి జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చెల్లూరి రమేష్ వేటూరి రాధాకృష్ణ మంద నాగరాజు అంతోటి ఆదినారాయణ దాసరి కుమార్ అంతోటి కుమార్ అన్నేపాక కిరణ్ అన్నేపాక ప్రసాద్ అంతోటి తిరుమలరావు మంద లక్ష్మి నంద్రు ప్రసాద్ వేటూరి అచ్యుత్ పవన్ నారపోగు వినయ్ ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ మండల రిపోర్టర్ అంతోటి రవి ప్రసాద్ నూతన వధూవరుల బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం28 నవంబర్ 2025

# ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతర పోరాటంచేస్తున్నరవీందర్ముదిరాజ్




కుత్బుల్లాపూర్ నవంబర్ 27 ( ప్రజా గొంతుక )హైదరాబాద్ నగరంలో నాణ్యతలేని ప్లాస్టిక్ విస్తర్లు,గ్లాసుల తయారీ వినియోగం పై ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వ యంత్రాంగం మౌనం పాటించడం పర్యావరణ అభిమానుల్లో ఆగ్రహం రేపుతోంది. ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పోరాడుతున్న పర్యావరణ ప్రేమికుడు,సామాజికవేత్త కోలా రవీందర్ ముదిరాజ్ బాధను వ్యక్తం చేశారు.ప్రజావాణి వేదికగా పలు మార్లు జిహెచ్ఎంసి, పోల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదులిచ్చినా స్పందన శూన్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని మహిళల క్యాంటీన్‌లో కూడా ప్లాస్టిక్ కప్పులు,ప్లాస్టిక్ పేపర్‌తో కప్పిన విస్తర్లు వాడటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.హెూటళ్లలో, ఫంక్షన్ హాళ్లలో,దేవాలయాలలో నిర్వహించే ఆహార సేవల్లో కూడా ప్లాస్టిక్ విస్తర్ల వాడకం కొనసాగుతుండటం దారుణమని రవీందర్ ముదిరాజ్ వ్యాఖ్యానించారు.వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ పళ్లెలలో వడ్డించడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రముఖ వైద్యులు హెచ్చరించినా,అధికారులు 'చూసి చూడనట్టు' వ్యవహరించడం పై ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజు హైదరాబాద్ నగరంలో 50 నుండి 80 లక్షల ప్లాస్టిక్ ఇస్తరాకులు,గ్లాసులు చెరువుల్లో,నాళాల్లో,ఖాళీ ప్రదేశాల్లో విసిరివేయబడుతున్నారు.వీటిని చెత్తగా విసిరేయడంతో గోమాతలు వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించే ఆకులు విస్తర్లు,అరటి ఆకుల వంటివి ప్రోత్సహించాలని ఎన్నిసార్లు విన్నవించినా జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు.దీంతో నల్ల పోచమ్మ దేవాలయం,లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాల వద్ద ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్లాస్టిక్ నిషేధ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని హెూటళ్లకు,క్యాటరింగ్ సెంటర్లు,ఫంక్షన్ హాళ్లకు నోటీసులు ఇచ్చి,ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన భానోత్ కొండ

ప్రజా గొంతుక న్యూస్ మధిర// ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మంద గోపాలరావు - రోషమ్మ దంపతుల ఏకైక కుమారుడు నాగకృష్ణ- సింధుజా ల వివాహ మహెూత్సవ కార్యక్రమానికి బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు బానోత్ కొండ వారి సతీమణి జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చెల్లూరి రమేష్ వేటూరి రాధాకృష్ణ మంద నాగరాజు అంతోటి ఆదినారాయణ దాసరి కుమార్ అంతోటి కుమార్ అన్నేపాక కిరణ్ అన్నేపాక ప్రసాద్ అంతోటి తిరుమలరావు మంద లక్ష్మి నంద్రు ప్రసాద్ వేటూరి అచ్యుత్ పవన్ నారపోగు వినయ్ ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ మండల రిపోర్టర్ అంతోటి రవి ప్రసాద్ నూతన వధూవరుల బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు



ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ తేజవత్ శత్రు నాయక్ మరియు అర్వయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు రామ్ లాల్ గార్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోటే సాధ్యమవుతుంది.తండాలను, గ్రామాలను అభివృద్ధి చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది వీరితోపాటు శనిగరం, నందిగామ ,బిలియా నాయక్ తండా కు చెందిన పలువురు యువకులు వైనాల రమేష్, నీలం సమత్ రాజు, ఇస్లావత్ సంగులాల్ ,ఇస్లావత్ శ్రీకాంత్ ,ఇస్లావత్ నాగరాజు ,ఇస్లావత్ రాజేందర్ ,ఇస్లావత్ మున్న ,మరియు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరినారుఈ కార్యక్రమంలో , మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, పాక్స్ ఛైర్మెన్, క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదు



బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను నిట్టనిలువున తగ్గించి బీసీలను రాజకీయ సమాధి చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని వారి కుట్రల ఫలితంగానే 60 శాతం ఉన్న బీసీలకు 17 శాతం కూడా రిజర్వేషన్లు దక్కకుండా పోయాని బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జీవో నెంబర్ 46 తో 17 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో కేవలం 276 సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వేలకు పైగా బీసీ సర్పంచ్ స్థానాలకు గండి కొట్టి బీసీలకు రావలసిన రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానంలో కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా అధిపత్య కులాల రాజ్యాన్ని గ్రామస్థాయి నుండి తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు రాష్ట్రంలో 30 మండలాల్లో ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వు కాలేదని అంతేకాకుండా 80 మండలాల్లో అరకొర ఒకటి రెండు మాత్రమే రిజర్వ్ అయ్యాయని మరికొన్ని గ్రామపంచాయతీలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వ్ కాలేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికే తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈ నెల 30న చలో హైదరాబాద్ పేరుతో ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ మేధావులు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బీసీ ల రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరు రవి ముదిరాజ్, జిల్లా వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ దాఖలు చేసిన ఈది కనకతార



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సీపీఐ పార్టీ బలపరిచిన మధిర శ్రీనిధి విద్యాసంస్థల అధినేత ఈది అనిల్ కుమార్ నెహ్రూ సతీమణి అయిన ఈది కనకతార స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో నామినేషన్ వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దప్రోలు సైదులు మాజీ సర్పంచ్ లు గాదె నరోత్తం రెడ్డి దామాల బాబు మాజీ ఎంపీటీసీ కొంగర రామారావు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గంగసాని రాఘవరావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పుట్టినరోజు సందర్భంగా



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో శ్రీనివాసరావు శ్రీమతి నరసమ్మ కుమారుడు నాగబాబు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు బియ్యం దుప్పట్లు నైటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి సహాయం అందజేసిన శ్రీనివాస్ రావుకి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు నాగబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి: ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/27గ్రామపంచాయతీ ఎన్నికలు%-%2025 ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకుడు, గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం బూర్గంపహడ్, భద్రాచలం మండల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. మొరంపల్లి బంజర్, లక్ష్మీపురం, పినపాక పట్టి నగర్, బూర్గంపాడు, భద్రాచలం గ్రామపంచాయతీల నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని అధికారులను, సిబ్బందిని సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సమాచారం సకాలంలో అందేలా హెల్ప్‌డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభ్యర్థులకు సహాయం అందించాలన్నారు. అలాగే, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కట్టుదిట్టమైన సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, భద్రాచలం ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:27 స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి నిత్యం ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న వారికి మద్దతుగా నిలుస్తూ, సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ కోరారు గురువారం నిడమనూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న వారికి ప్రజలు మద్దతిచ్చి గెలిపించాలని అన్నారు. అందరూ ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థులను ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి,అకారపు నరేష్ కోమాండ్ల గుర్వయ్య, నల్లబోతు సోమయ్య, మల్లికాంటి చంద్రశేఖర్, కుంచం శేఖర్, ఇంజమూరి శివ, కొండేటి సామంత్, ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు



# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్

ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 27) పాపన్నపేట్ ఎంపీడీవో కార్యాలయంలో మొదటి దశ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య గారితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, జిల్లాలో పకడ్బందీగా, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాజీవ్ గృహకల్ప బ్యాంకు రుణాలు మాఫీ కోసం ప్రజా పాలనలో ధరకాస్తు చేయాలని విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ నవంబర్ 27 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప ఇండ్ల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని డిసెంబర్ నెల రెండవ తేదీ నాడు జ్యోతిరావు పూలే భవన్లో ప్రజా పాలన లో దరఖాస్తులు చేయాలని రాజీవ్ గృహకల్ప లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ... రాజీవ్ గృహకల్ప గత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన ప్రజలకు ఇండ్లు కేటాయించారు.ఆ ఇండ్లకు బ్యాంకులలో తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి చేయలేకపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న ప్రజలకు ఇంటి బ్యాంకు రుణమాఫీ చేస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంద్రమ్మ ఇండ్లు కేటాయిస్తున్నారు, అదే భాగంలో రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న ప్రజల ఇండ్ల బ్యాంకు రుణమాఫీలు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్లల బ్యాంకు రుణాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని డిమాండ్ చేశారు.ప్రజల సొంత ఇండ్ల కలలు నెరవేరాలంటే ఇండ్ల పట్టాలను వెంటనే ప్రజలకు అందేటట్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు,రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.గత ప్రభుత్వాలు రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న ప్రజలకు మోసాలు చేసినట్టు ఈ ప్రభుత్వం చేయొద్దని పేద ప్రజలకు బ్యాంకు ఇంటి రుణాల నుండి కాపాడాలని కోరారు, రాజీవ్ గృహకల్ప స్కీం కింద ఇళ్ళు మంజూరైనాయి. మా ఆర్థిక పరిస్థితి రీత్యా కుటుంబ పోషణే కష్టంగా ఉందని సిపిఎం బృంద తో ప్రజలు కోరారు, అందువల్ల రాజీవ్ గృహకల్ప ఇంటి రుణం చెల్లించలేక పోయామని సిపిఎం బృందంతో రాజీవ్ గృహకల్ప ప్రజలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజల యొక్క ఇంటి రుణం మాఫీ చేసి రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న ప్రజల ఇండ్ల లకు సంబంధించిన డాక్యుమెంట్లు బ్యాంకు నుంచి ఇప్పించే విధంగా అధికారులకు తగిన అదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శి వెంకట్రామయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, సిపిఎం పార్టీ రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి బాలపీర్, సిపిఎం పార్టీ నాయకులు పి.స్వామి, కృష్ణారావు, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో సిపిఐ మండల కార్యదర్శి నర్రా గిరి జన్మదినవేడుకలు

అన్నెపు ప్రభు సమక్షంలో నాయకుల హాజరుతో సందడిప్రజా గొంతుక.శంషాబాద్, సిపిఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ కార్యకర్తలు, కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, శేరిలింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్, నాయకులు ప్రవీణ్ గౌడ్, రాజు గౌడ్, ఏఐటీయూసీ కార్యదర్శి గిలక రాజు, భవన నిర్మాణ కార్మిక సంగం మండల కార్యదర్శి నరేష్ నాయక్, నాయకుడు శీను తదితరులు పాల్గొన్నారు.నర్రా గిరికి పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో, పార్టీ కార్యకలాపాల బలోపేతంలో నర్రా గిరి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు కొనియాడారు.




# రసవత్తరంగా మారిన బోనకల్ మండల గ్రామపంచాయతీ ఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల%శీ% లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బరిలోకి అంగబలం అర్థబలం ఉన్న నాయకులని ఎంపిక చేస్తూ వ్యూహాత్మకంగా కదులుతున్న కాంగ్రెస్ శ్రేణులు పొత్తులో భాగంగా బీఆర్ఎస్ తో కలిసి నడుస్తున్న సిపిఎం కు మెజార్టీ స్థానాలను సీపీఎంకి కట్టబెడుతున్న బీఆర్ఎస్ పార్టీ హస్తంతో దోస్తీ కడుతున్న తెలుగు తమ్ములు భారీ ఎత్తున నామినేషన్ వేయనున్న సర్పంచ్ అభ్యర్థులు.ఎక్రిగ్రీవం దిశగా రెండూ మూడూ గ్రామాలు గ్రామాల్లో వేడెక్కిన రాజకీయం.ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ యంత్రాంగం



# వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో భాగంగా పండ్ల పంపిణీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద గురువారం గాయత్రీ సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిని జాగృతం చేసిన జాతీయ గీతం వందేమాతరం పుట్టి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. స్కూళ్లు, కళాశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు జాతీయ గీతాన్ని సమూహంగా ఆలపించి దేశభక్తిని ప్రకటించారు. అనంతరం గాయత్రీ సేవా సమితి ద్వారా విద్యార్థులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్, సభ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి, కాసనగొట్టు శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, యెల్లెంకి రాజేందర్, గౌరిశెట్టి దయాకర్, కముటాల గురుచరణం, బొల్లం ఆంజనేయులు పాల్గొన్నారు.



# నూతన డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ ను కలిసిన కాంగ్రెస్ గిరిజన నాయకులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు తాండూర్ పట్టణ కేంద్రంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శివరాం నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ నాయక్ ను మర్యాద పూర్వకంగా పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా చౌడపూర్,కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారాసింగ్ నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేసి, వికారాబాద్ జిల్లాలో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందేలా వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చుకుని కలుపుగోలు తనంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్టీసెల్ జనరల్ సెక్రెటరీ రవి నాయక్,చౌడపూర్ మండల్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్,పరిగి ఎస్టీ సెల్ అధ్యక్షుడు తవరియా నాయక్,మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రామ్ లాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రవీందర్ నాయక్,సాల్విడ్ విట్టల్ నాయక్, లద్దియ శీనుఉన్నారు.




# వైన్ షాపులను దేవాలయం కు దూరంగా ఏర్పాటు చేయాలి..

ప్రజాగొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు ఆబ్కారీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ కి వినతి పత్రం.దేవస్థాన ౘైర్మన్ ఇంగిలే రామారావు..శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానముల సమీపంలో నూతన ఏర్పాటు చేయబోతున్న వైన్ షాపులను దూరంగా ఏర్పాటు చేయాలని కోరుతు.ఈయొక్క టెంపుల్కు దగ్గరగా ఉండటం వలన దేవస్థానంకు వచ్చే భక్తులకు ఇబ్బందులు, ఆలయ ప్రాముఖ్యత కొన్ని వందల సంవత్సరాల ఉన్నటు వంటి ప్రాశస్త్యం దెబ్బతింటున్నది.కావున దేవస్థానమునకు వంద మీటర్ల దూరంలో ఉండలాలనే నియమనిబంధనలనకు తొంగలో తొక్కి వ్యాపారమే లక్ష్యంగా వైన్ షాపులు ఏర్పాటు చేసి చట్టవ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.రాష్ట్రంలో అన్ని దేవాలయాల వద్ద ఎలాంటి నియమనిబంధనలు ఉన్నాయో ఇక్కడ కూడ అలాగే చర్యలు తీసుకోవాలి.దీనిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ కి దేవస్థానం ౘైర్మన్ ఇంగిలి రామారావు వినతి పత్రం అందజేయడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పకడ్బందీ బందోబస్తు ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్



ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి నవంబర్ 27 ) హవెలి ఘనపూర్ గ్రామపంచాయతీలో,ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గురు వారం రోజు ఆకస్మికంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించలని, నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు భద్రత, పారదర్శక వాతావరణం కల్పించడం ప్రతి పోలీస్ సిబ్బందిపైన ఉన్న ముఖ్య బాధ్యత అని,ఎన్నికలలో శాంతి భద్రతపరంగా పరిరక్షణలో ఎలాంటి రాజీ లేదని, ఎన్నికల ప్రక్రియను భంగపరచే యత్నం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎన్నికల సందర్భంగా అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, ప్రలోభాల వంటి ఘటనలను చూసిన వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, హవెలిఘనపూర్ ఎసై నరేష్, సిబ్బంది ఉన్నారు.





# గాంధి నగర్ పాఠశాలను సందర్శించిన డిఇఓ

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 27) గురు వారం రోజు మెదక్ పట్టణంలోనీ గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి విజయ సందర్శించడం జరిగింది. తరగతి గది బోధనా అభ్యసన ప్రక్రియను గమనించడం జరిగింది. పాఠశాలలో బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.మిడ్ లైన్ పరీక్ష నిర్వహణను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలను తెలియ జేయడం జరిగింది.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేయడం జరిగింది.బోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలియ జేయడం జరిగింది. ప్రభుత్వం పాఠశాల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు నోటు పుస్తకాలను కూడా అందించడం జరిగింది అని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన బోధన జరుపుతున్నామని తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు. సెల్ ఫోన్ వాడకం, టివి చూడటం తగ్గించి చదువు పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య ఒకటే మన భవిష్యత్తును మార్చుతుంది అని చెప్పారు.ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి వారికి పలు సూచనలు అందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం28 నవంబర్ 2025

# అభివృద్ధిలో వేములకొండను ముందంజలో నిలుపుతా:



నన్ను ఆశీర్వదించి గెలిపించండి ఏర్పుల వెంకటేశం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థివలిగొండ నవంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన ఏర్పుల వెంకటేష్ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గత కొన్ని సంవత్సరాలుగా సేవలందించానని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినందున తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కావలసిన నిధులు తీసుక రావాడానికి మరింత సులభంగా ఉంటుందని తెలిపారు. ప్రజలందరితో కలుపుకుపోయే గుణం ఉందని మీరంతా నన్ను ఆశీర్వదిస్తే సర్పంచిగా మీ ఇంటి కొడుకుల మీ ఇంటి బిడ్డల మీకు సేవ చేస్తానని ఆయన అన్నారు గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి నాశాయ శక్తుల కృషి చేస్తూ ప్రజా సమస్యలను తన సమస్యలుగా పరిగణిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తే వేములకొండను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# గణేష్ నేత్రదానంతో ఇద్దరికీ కొత్త వెలుగు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రానికి చెందిన వార్తా దినపత్రిక పాత్రికేయుడు చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ క్రమంలో సూత్రాల స్వామి నేత్రదానం ప్రాముఖ్యతపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా, వారు మహోన్నత నిర్ణయం తీసుకున్నారు. అనంతరం డాక్టర్ మేరుగు భీష్మాచారి పర్యవేక్షణలో ఎల్విపి ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సమన్వయంతో కార్నియాలను సేకరించి హైద్రాబాద్‌కు పంపించారు. గణేష్ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగు ప్రసాదించబడింది. ఈ సద్భావన చర్యకు గణేష్ తల్లిదండ్రులు చెరుకు పద్మ, శంకరయ్య, అక్క ఈశ్వరి, బావ రంజిత్‌కు సదాశయ ఫౌండేషన్ కమిటీ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించండి



ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 27 మల్యాల మండల బీజేపీ కార్యాలయం లో జరిగిన సమావేశం లో ముఖ్య అతిథులు విచ్చేసిన, వాసాల రమేష్ మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు.. ఈ రాష్ట్ర ప్రభుత్వం.. కేవలం.. గ్రామ పంచాయతీలకి,కేంద్రం నుండి వచ్చే 30000 వేల కోట్లు నిధులు వాపసు పోతాయని భయం తో ఈ ఎన్నికల పెడుతున్నారు.. తప్ప,, గ్రామ ప్రజల మీద ప్రేమ తో కాదు.. ఇప్పటికి ఒక్క రూపాయి.. కూడా గ్రామపంచాయతీ లకి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు బీసీ లకి 42% రిజర్వేషన్స్ అంటూ.. బీసీ లని మోసం చేసిన ఘనత.. ఈ ప్రభుత్వం ది, మహిళా లకి కొంత మంది కి చీర లు ఇచ్చి..ఓట్లు అడిగితె.. ప్రతి మహిళా మాకు చీర కాదు,, 2500/- కావలి అంటున్నారు... నిరుద్యోగ.. యువత.. రాజీవ్ యువ వికాస్ కావాలి అంటున్నారు.. ఈ ఎన్నికలు. ప్రభుత్వం ని కి.. చెంప పెట్టులా ఫలితాలు ఉండబోతున్నాయి.. ఇదే సందర్భంగా.. కేంద్రం హోమ్ శాఖ సహాయ మంత్రి.. బండి సంజయ్ గారు. 10 వ తరగతి విద్యార్థుల కి సైకిల్ లు ఇవ్వడం. జరిగింది. కరోనా సమయం లో గ్రామీణ హెల్త్ సెంటర్ లకి ఆక్సిజెన్,, పరికరాలు.. బెడ్ లు.. ఎన్నో అందజేశారు.. మండలం లో ని ఎక్స్ రోడ్ నుండి. కాసారం వరకు.. డబల్ రోడ్.. బ్లాక్ నుండి పెగడపల్లి వరకు.. డబల్ రోడ్.. అలాగే కరీంనగర్ నుండి జగిత్యాల వరకు.. నాల్గు లైన్ ల రోడ్ మంజూరు చేయించి. గ్రామ ల అభివృద్ధి కి పాటుపడ్డారు..ఆయన సహకారం తో.. మండలం లో ని ప్రతి గ్రామ పంచాయతీ లో బీజేపీ అభ్యర్థులు.. ని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకుంటే 10 లక్షలు తన ఫండ్ నుండి ఇస్తామని... చేప్పారు. బీజేపీ.బలపరిచిన.అభ్యర్థులు... ద్వారా కేంద్రం నుండి నిధులు.. తెచ్చి మన గ్రామాలని అభివృద్ధికి.. పాటుపడే.. అభ్యర్థి ని ఎన్నుకోవాలని.. ప్రజానీకానికి అభ్యర్థి స్తున్నాం.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. గడ్డం నడిపి మల్లేశం. కోను శ్రీనివాస్. గుగ్గిల గంగరాజు. నక్క ఆనందం. పొన్నగంటి గౌతం. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# వైభవంగా గాయత్రి పరివార్ కలశ రథయాత్ర

జగిత్యాల జిల్లా నవంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని , దట్నూర్ ఆత్మకూరు దమ్మన్న పేట లక్ష్మీపురం రంగదాముని పల్లె తిర్మలపూర్ (పి.డి)గుంజపడుగు అగ్గిమల్ల గ్రామంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం రోజున చేపట్టిన కలశ రథయాత్ర శోభాయ మానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్ లో నవంబర్ 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో పాల్గొనాలనుకునేవారు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. వివరాలకై సంపాదించవల్సిన వారి ఫోన్ నెంబర్లు:కటకం అమర్నాథ్ 8341381422,వేముల రాంరెడ్డి 9948134362, అన్నేడి మనోహర్ రెడ్డి 9948555222, ఎర్ర మల్లేశం 9441678785.

# దాతృత్వం చాటుకున్న జీవి అకాడమీ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణ లో ఉన్న జీ వి అకాడమీ మిలీనియం టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ జోనల్ సెక్రెటరీ రాజేశ్వరి మేడం ఆధ్వర్యంలో గివింగ్ బ్యాక్ డే గా విద్యార్థులతో వారు సహాయం కావలసిన వారికి సహాయం చేసే గుణమును మనసును పెంపొందించుటకు వారు రోజు పేరెంట్స్ ఇచ్చిన మనీలో నుంచి సేవ్ చేసి మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు మానసిక దివ్యాంగ పిల్లలకు 50 కేజీల వరకు రైస్ ను నిత్యవసర సరుకులను పండ్లను బిస్కెట్స్ ను వితరణ చేసినారు. జీ వి అకాడమీ మిలీనియం టాలెంట్ స్కూల్ నిర్వాహకులు,టీచర్స్, మరియు విద్యార్థులు అందరికీ మంచి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ పిల్లలు విద్యలోనూ బుద్ధిలోనూ జ్ఞానంలోనూ మంచి పౌరులుగా ఎదుగుతూ సేవా గుణము పెంపొందించుకుంటూ విద్యలో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము గివింగ్ బ్యాక్ డే అను సందర్భమును చేపట్టి పిల్లలకి వారు మానసిక ఎదుగుదలలో సేవ గుణాన్ని పెంపొందించడానికి జీ వీ అకాడమీ మిలీనియం టాలెంట్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ జోనల్ సెక్రెటరీ మరియు ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి మరియు డబ్బులను సేవ్ చేసి ఒకరికి సహాయం చేయాలన్న చిన్నారి హృదయాలకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423 9000328300

# కరాటే క్లాసులను సద్వినియోగం చేసుకోగలరు..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: నవంబర్:27 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ సాయి బృందావన కాలనీ లో కరాటే మాస్టారు కె. సైదులు చే ఉదయం 7:00 గంటల నుండి 8:00 గంటల వరకు మరియు సాయంత్రం 6:15 %శీ% 8:00 వరకు పిల్లలకి కరాటే, మగవారికి, ఆడవారికి కర్రసాము మరియు సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించబడుతుంది కావున ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నంబర్ కి సంప్రదించండి.

??పుట్ట విజయ్‌చం91 96406 43779



# ఎల్టా పోటీల్లో పోత్కపల్లి విద్యార్థుల సత్తా

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల జెడ్‌పీఎచ్‌ఎస్‌లో ఎల్టా తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఇంగ్లీష్ ఎడుక్వెస్ట్ పోటీలు ఉత్సాహంగా పూర్తయ్యాయి. ఈ పోటీలలో పోత్కపల్లి విద్యార్థులు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. జూనియర్ వర్గంలో టి. సాక్షి ప్రథమ స్థానం సాధించగా, సీనియర్ వర్గంలో ఎస్. శ్రీచరణ్ ఫస్ట్ ర్యాంక్ దక్కించుకుని స్కూల్‌కి గౌరవం తీసుకొచ్చాడు. జూనియర్ ఉపన్యాస పోటీలో ఈ కార్తీక రెండో స్థానంలో నిలిచి మెప్పొందింది.విద్యార్థుల కృషి, పట్టుదల ఫలితమే ఈ విజయాలని ఉపాధ్యాయులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, “మా విద్యార్థులు పోటీల్లో ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణం. ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలి” అన్నారు. విజేతలకు మండల విద్యాధికారి రమేష్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎల్టా మండల కోఆర్డినేటర్ శోభారాణి, పోత్కపల్లి %చీజజ% ఎస్సిసి అనో గుగులోతు రవి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులు మరింత ముందుకు సాగాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.



# శ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ

చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పరిధిలొ వున్న స్వయంభూ శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం వద్ద 7.12.2025 నాడు శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గురుస్వామి టేకుల దామోదర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా గురువారం నాడు పీపల్ పహాడ్ గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామీ సన్నిధిలొ మరియు స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో స్వామివారి మహా పడిపూజ కార్యక్రమం కరపత్రం అయ్యప్ప గురు స్వాముల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.మహాపడి పూజా కార్యక్రమం 7.12.2025 నాడు నర్వహించడం జరుగుతుందని దామోదర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పీపల్ పహాడ్ గురు స్వాములు టేకుల దామోదర్ స్వామి గట్టు మల్లేష్ స్వామి శీను స్వామి నరేష్ స్వామి కిరణ్ స్వామి శీను రెడ్డి స్వామి మహేష్ స్వామి విజయ్ స్వామి శేఖర్ స్వామి లింగస్వామి స్వామి శ్రీ ఆది మహావిష్ణు సన్నిధాన గురు స్వాములు,వరసిద్ధి వినాయక సన్నిధానం గురుస్వాములు పాల్గొనడం జరిగింది



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

జగిత్యాల జిల్లా నవంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం శివారులో గల మగ్గిడి ఆరెపల్లి గ్రామాల నుండి గోదావరిలోని ఇసుకను అక్రమంగా అర్ధరాత్రి ఇంచుమించు 2 గంటల ప్రాంతంలో అణాధికారంగా తరలిస్తున్న 1) టీఎస్ 03 యూఏ 6399, 2) టీఎస్ 22 టీ 5242, 3) ఏపీ 31 టి హెచ్ 7230, 4) ఏపీ 15 వై 2618, 5) టిజి 07 వి 9765, 6) టీఎస్ 02 యు డి 2215 నంబర్ గల ఆరు టిప్పర్లను ధర్మపురి మండల తాహసిల్దార్ వారి సిబ్బందితో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి టిప్పర్లను ధర్మపురి పోలీస్ స్టేషన్ కు తరలించగా ధర్మపురి ఆర్ ఐ ఫిర్యాదు మేరకు అట్టి టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్దపల్లిలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయనుజిల్లాలో మొత్తం 263 సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు వివరించారు.ఎన్నికల విడతల వివరాలుమొదటి విడత: డిసెంబర్ 11 %–% 99 గ్రామాలు, 896 వార్డులురెండో విడత: డిసెంబర్ 14 %–% 73 గ్రామాలు, 684 వార్డులుమూడో విడత: డిసెంబర్ 17 %–% 91 గ్రామాలు, 852 వార్డులుఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి అదే రోజున పూర్తి చేస్తామని తెలిపారు. కౌంటింగ్ అనంతరం వార్డు సభ్యుల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు.నోటిఫికేషన్ %ఒ% నామినేషన్ షెడ్యూల్1వ విడత నోటిఫికేషన్: నవంబర్ 272వ విడత: నవంబర్ 303వ విడత: డిసెంబర్ 3నామినేషన్ల స్వీకరణ ః 3 రోజులుతరువాతి రోజు పరిశీలన, చెల్లుబాటు నామినేషన్ల ప్రకటనఅప్పీల్ స్వీకరణ %ఒ% పరిష్కారం అనంతరంనామినేషన్ల ఉపసంహరణ:1వ విడత %–% డిసెంబర్ 32వ విడత %–% డిసెంబర్ 63వ విడత %–% డిసెంబర్ 9 (మధ్యాహ్నం 3 గంటల వరకు)ప్రచార వ్యయం పరిమితులు5,000 పైబడి జనాభా ఉన్న గ్రామాల్లో:సర్పంచ్ %– ?2,50,000%వార్డు సభ్యుడు %– ?50,000%5,000 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో:సర్పంచ్ %– ?1,50,000%వార్డు సభ్యుడు %– ?30,000%డిపాజిట్ వివరాలుజనరల్ సర్పంచ్ %– ?2,000%వార్డు సభ్యుడు %– ?500%బీసీ/ఎస్సీ/ఎస్టీ సర్పంచ్ %– ?1,000%వార్డు సభ్యుడు %– ?250%రిజర్వేషన్ల వివరాలుఎస్టీ: 3 (మహిళలు%–%1, జనరల్%–2)%ఎస్సీ: 54 (మహిళలు%–%24, జనరల్%–30)%బీసీ: 69 (మహిళలు%–%30, జనరల్%–39)%ఓపెన్: 134 (మహిళలు%–%65, జనరల్%–69)%ఎన్నికల ఏర్పాట్లుమొత్తం ఓటర్లు ః 4,04,181పోలింగ్ లొకేషన్లు ః 274 పోలింగ్ కేంద్రాలు ః 2432 సిబ్బంది ః 3804క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ః 1099 (వెబ్ కాస్టింగ్ ఏర్పాటు)జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు, ఎంసీసీ అమల్లో ఉన్నందున అన్ని పార్టీలు, అభ్యర్థులు, మీడియా సహకరించాలని జడ్పీ సీఈఓ నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార ఖర్చుల నమోదు కోసం ధరల జాబితా సిద్ధం చేసామని, ప్రచార వీడియోల కోసం ముందస్తుగా ఎంసిఎంసీ అనుమతి తప్పనిసరి అని తెలిపారు.సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) స్థానిక సంస్థ ఎన్నికల్లో చౌటుప్పల్ మండలంలో ప్రతి గ్రామంలో కుమ్మరి సోదరులు సర్పంచ్ లుగా, వార్డ్ నెంబర్లు గా పోటీ చేయాలని పిలుపు నిచ్చిన మండల కుమ్మరి అసోసియేషన్ అధ్యక్షులు సిలువేరు నరేష్.నరేష్ మాట్లాడుతూ కుమ్మరులుదశాబ్దాల కాలం నుండి సాంస్కృతిని కాపాడుతూ కుమ్మరుల గ్రామ దేవతల పూజారులు ఉండి మరియు రాజకీయంగా ఐక్యత గా ముందుకు సాగాలని రాజకీయంగా ఎదగాలని చౌటుప్పల్ మండలం కుమ్మరి అసోసియేషన్ మండల అధ్యక్షుడు సిలివేరు నరేష్ ప్రకటనలతెలిపారు చౌటుప్పల్ మండలములొ రాబోయే సర్పంచి వార్డు నెంబర్లలో కుమ్మరులు పోటీ చేసి రాజకీయ ఐక్యతను చూపాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్థిక సహాయం చేసిన సాగర్ ఆసుపత్రి సిబ్బంది...



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:27 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో పేషంట్ కేర్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసుపత్రి సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సతీష్ కూతురు పేరు మీద 50 వేల రూపాయలు, కొడుకు పేరు మీద 15 వేల రూపాయలు మొత్తం 65 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి సతీష్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## యరగండ్లపల్లిలో హోరాహోరీ

జనరల్ సీట్‌లో బీసీ వర్సెస్ ఓసీ ఆసక్తికరంగా మారిన సర్పంచ్ ఎన్నికలు. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):తెలంగాణలో స్థానిక ఎన్నికల హడావుడి మొదలయింది. నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. ఎన్నికల బరిలో నిలిచేందుకు యువత ఉత్సాహం చూపుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు ఎవరికివారు వారివారి స్థాయిల్లో పైరవీలు చేస్తున్నారు. బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా ఆల్రెడీ ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. యువత ఆకట్టుకునేందుకు దావతులు ఇస్తున్నారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 27 నవంబర్ 2025.చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బొక్కల కొమరయ్యబిపూలమ్మ గారి కుమారుడు ( శేఖర్ – గౌతమి ) గార్ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మజ్జిగ రాంబాబు .ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబరు మేడి సంతోష్ , ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్ , కన్నం కుమార్ , ఉప్పలయ్య , రాములు , కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు బొక్కల నరసింహారావు , మెరుగు కుమార్ , అలవాల నవీన్ , బొక్కల రజిని తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 నవంబర్ 2025. చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వైనాల సాంబయ్య మరణించారువిషయాన్ని తెలుసుకున్నబాధిత? కుటుంబాన్ని , కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ లు గ్రామ కాంగ్రెస్ వారి కుటుంబాన్ని పరామర్శించి , భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోరె కుమార స్వామి , మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న , గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్ , గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోల విజయ్ , మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య , బొంత శ్రీను , గ్రామ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ , కేతిడి జైపాల్ రెడ్డి , ఎదురబోయిన బద్రి , మెంతుల రమేశ్ , జయేందర్ రెడ్డి , ముదురు కట్టయ్య , కుండే రవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే పోటీలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్27::మద్దూరు(దూల్మిట్ట)::మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పటుత్వ పోటీ మరియు ఉపన్యాస పోటీలను మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా బాధ్యుడు చంద్రబాను ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి వరదరాజు,పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు సర్వర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పోటీ పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి పరీక్షలు నిర్వహించారు. మరియు ఉపన్యాస పోటీలను కూడా నిర్వహించారు. ఇట్టి నిర్వహణ కార్యక్రమానికి పెద్దలుగా కిరణ్, రామకృష్ణ, జె మల్లేశం, వ్యవహరించారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగం ఉపన్యాసంలో ధృవ తేజ, జోయ అజ్మత్ షిభా తబస్సు, జూనియర్స్ నందు శ్రీ సాయి చరణ్య, సిహెచ్ శ్రీ ధృతి. ఈ.ఎల్.టీ.ఏ వారు నిర్వహించే జిల్లా పోటీలకు ఎన్నికయ్యారని నిర్వాహకులు తెలియజేశారు.

## పాఠశాలలు, కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ శ్రీ హర్ష సడెన్ ఇన్స్పెక్షన్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృత పర్యటన నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా పరిశీలించారు. కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్, గుండారం ధాన్యం కొనుగోలు కేంద్రం, రామగిరి మండలం కల్వచర్ల, పన్నూరులోని కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి అదే రోజు రైస్‌మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ధాన్యం ప్రమాణాలను ప్రతిరోజూ పరిశీలించాలని సూచించారు. కల్వచర్ల ఐకేపీ కేంద్రంలో కొనుగోళ్లను 10 రోజుల్లోపే పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు.కమాన్‌పూర్ జెడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్‌లలో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని భోదించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణలో పారదర్శకత పాటించాలని, ఏదైనా డాక్యుమెంట్ సమర్పించని పక్షంలో దానికి సంబంధించిన స్పష్టమైన రసీదు ఇవ్వాలని, దానిలో డాక్యుమెంట్ సమర్పణ గడువును నమోదు చేయాలని సూచించారు. పన్నూరు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, ప్రతి నామినేషన్‌ను తప్పనిసరిగా టీ – పోల్ లో నమోదు చేయాలి అని ఆదేశించారు. తదుపరి ఎం.పీ.పీ.ఎస్ పన్నూరు పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు, స్టాఫ్ హాజరు మరియు పాఠశాల నిర్వహణపై వివరాలు స్వయంగా తెలుసుకున్నారు.ఈ పర్యటనలో రామగిరి ఎంపీడీవో శైలజ రాణి, తహసిల్దార్ సుమన్, కమాన్‌పూర్ ఎంపిఓ సౌమ్య, ఏపిఎం పద్మ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతనవదువరులను ఆశీర్వదించిన యువజన కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి. ( ప్రజా గొంతుక న్యూస్ ) , 27 నవంబర్ 2025. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బొక్కల కొమరయ్య–పూలమ్మ గారి కుమారుడు (శేఖర్బి గౌతమి) గార్ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రుపిక శ్రావణ్ ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మంచాల హరీష్ , ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్ , ప్రవీణ్ ఎల్లయ్యగూడెం గ్రామం యూత్ అధ్యక్షుడు సాంబరాజు, నాగరాజు , అలవాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1632
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం28 నవంబర్ 2025

## జిల్లా మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ముందుకు

## రావాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారాలు, శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. వీ హబ్%–%సర్ఫ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థినులు, మహిళలకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వతంత్ర వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన దిశానిర్దేశం, నైపుణ్య శిక్షణను వీ హబ్ అందిస్తోందన్నారు. విద్య అనంతరం ఉపాధి అవకాశాలు పెంపొందేందుకు కాలేజీల్లో చదువుతున్న బాలికలకు ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నామని, త్వరలో పెద్దపల్లి జిల్లాలో వీ హబ్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళలు అందరూ రిజిస్టర్ అయి కొత్త కోర్సులు నేర్చుకొని వ్యాపార రంగంలో ముందంజ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు అధికారి రవీందర్, మదర్ థెరిస్సా, ట్రినిటీ, జెఎన్టియు మంథని విద్యార్థినులు, స్వశక్తి సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కాంగ్రెస్‌కు కొత్త స్ఫూర్తిదేవి ప్రసన్న, పాయం వెంకటేశ్వర్లుతో మర్యాదపూర్వక భేటీ"



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ /27మణుగూరు మండలం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తోట దేవి ప్రసన్న ఈ రోజు మర్యాదపూర్వకంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య జరిగిన చర్చలో భాగంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతంపై చేపట్టాల్సిన చర్యలు, గ్రామ స్థాయి నాయకులు%–%కార్యకర్తలతో సమన్వయం, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంకల్పాలు చేరవేసే విధానాలపై విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లాలో పార్టీ నిలదొక్కుకునేలా కట్టుదిట్టమైన వ్యూహాలు, మహిళా నాయకత్వానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యం, బూత్ స్థాయి బలగాలను మరింత చైతన్యవంతం చేసే దిశగా కార్యాచరణపై కూడా చర్చ సాగింది. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ, పార్టీ కార్యకలాపాల పురోగతి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు , పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం , కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా గారు, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక లారీలు నడిస్తే ఈ దారి రైతుల మెడకు ఉరి






వెంకటాపురం నవంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, మరవానిగూడెం గ్రామపంచాయతీ,అబ్బాయి గూడెంలో,ఇసుక లారీలను అడ్డుకున్న ప్రజలు. వివరాల్లోకి వెళితే ఇసుక ర్యాంపు నిర్వహించే గుత్తేదారులు సొసైటీ సభ్యులు గోదావరి నుంచి ఇసుకను కార్మికులతో వెలికి తీసి బయట రాసులుగా పోసి లోడు చేసి ఎత్తాలని చట్టపరంగా ఉంది. కానీ గుత్తేదారులు గోదావరిలోకి భారీ మిషనరీలు టాటా 200 హిటాచి మిషన్ల సహాయంతో డైరెక్ట్ టిప్పర్లు లారీలకు గోదావరి లోనే లోడ్ చేస్తున్నారు. ఇలా చేయకూడదని మైనింగ్ చట్టాలలో ఉన్నది. కానీ కార్మికులతో చేయవలసిన ఈ పనిని మిషనులతో చేస్తున్నారు. కార్మికులకు వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ వాహనాలను పంట పొలాలలో నుంచి రోజు 100నుండి 200 వందల లారీలు వెళ్తుండేసరికి పంటలు ముఖ్యంగా మిర్చి తోటలు ఆ దుబ్బ దుమ్ము కి చెట్ల ఆకుల మీద పడి చెట్ల మొక్కలు చనిపోతున్నాయి. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఈ లారీలను దారి మళ్ళించట్లేదు. ఆ ఇసుక ఇసుక ను రోడ్డు పక్కన డంపు చేసుకొని అక్కడి నుంచి మిషనరీలతో లారీలు లోడ్ చేసుకోవాలని చెప్పినను గుత్తేదారులు వినడం లేదు. లక్షల రూపాయలు వెచ్చించి వేసిన తోటలు కళ్ళముందే చనిపోతుంటే రైతు ఏం చేయాలో తోచని పరిస్థితి ఆరుకాలం కష్టం చేసి అప్పులు తెచ్చి పొలాలకు డబ్బులు పెట్టి ఇలా అయ్యేసరికి వారు మానసికంగా ఆర్థికంగా చాలా దెబ్బతిన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మాకు మరణం తప్ప వేరే గత్యంతరం లేదని రైతులు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలతో లారీలు తిరుగుతున్న పంట పొలాలు దారి దగ్గర ఈ దారిన లారీలు తిరగద్దని మా పంటలు నష్టపోతున్నామని నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా పై అధికారులు మా సమస్యను గుర్తించి దీనికి పరిష్కారం వెతకాలని కోరుతున్నాం. ఇదివరకు కూడా చాలాసార్లు అధికారులకు పార్టీ ప్రతినిధులకు విన్నవించుకున్నాము. కానీ మా సమస్యకు పరిష్కారం దొరకలేదు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కానీ పరిష్కారం కావట్లేదు అందుకనే మేము నిరసన ఫ్లెక్సీలు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్నాం. ఇది ఇలాగే కొనసాగితే రోడ్లమీద బైఠాయించి భారీ ఎత్తున కలెక్టర్ గారి దృష్టికి వెళ్లలేదా ఆందోళన చేస్తామని పత్రికాముఖంగా విన్నవించుకుంటున్నాము.



## పబ్బు రాజుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కేమా దాత్తత్రేయ మరియు శ్రీహరి శ్రీకాంత్ మేకల యాదగిరి యశ్వంత్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఅర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజుగౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసెనరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ నాయకులు కాంగ్రెస్ ఎలాంబావి గ్రామ శాఖ నాయకులు కంది రవికాంత్ మండల నాయకులు తొర్పునూరి లింగస్వామి గౌడ్ పాలది బిక్షపతి బడుగు అశోక్ విజయ్ గట్టు సాయి మధు రాజశేఖర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు గ్రామ ఎన్నికల ఇంచార్జ్ లు సతీష్ వినయ్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యా నాణ్యతపై కట్టుదిట్ట సమీక్ష కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన విద్యాశాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను శాశ్వతంగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95% హాజరు, విద్యార్థుల 85% హాజరు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సెలవులను పూర్తిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా హెడ్‌మాస్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని 85 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాలు మెరుగుపర్చేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి 100% ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులను పర్యవేక్షించాలన్నారు. నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు తొలి విడతలో 30 పాఠశాలలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 12 పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ బృందాలు బోధనా విధానాలు, అభ్యాసన కార్యక్రమాలు, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యంపై నివేదికలు అందించాయని చెప్పారు. ఒక నెల తరువాత పాఠశాలలో అభ్యాసన ఫలితాల అభివృద్ధిని తిరిగి పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలను నిరంతరం మానిటరింగ్ చేసి, సమయానుకూల నివేదికలు అందించాలని, హెడ్‌మాస్టర్లతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.



## బీసీలకు42శాతంఇస్తాననినమ్మించి నమ్మకద్రోహం చేసిన రేవంత్ రెడ్డి

రెడ్డి అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు కలిసి ఓడించాలి,జనరల్ స్థానాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభ్యర్థులు పోటీ చేయాలి యువతీ యువకులు పెద్ద ఎత్తున పోటీ చేయాలే కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రజా గొంతుక డెస్క్( నవంబర్ 27):తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పానంక ఘాటుగ విమర్శలు చేసిండు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తమని ఆశ జూపెట్టి, నమ్మక ద్రోహం జేసిన రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలె అని కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు గట్టిగ హెచ్చరించిండు. ఈ ద్రోహం పానంక, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) పిలుపు మేరకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జనం అంతా ఒక్కటై తిరగబడాలె అని కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు పిలుపునిచ్చిండు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) వ్యూహం ప్రకారం, రాబోయే స్థానిక ఎన్నికలల్ల రెడ్డి అభ్యర్థులు ఎక్కడ పోటీ జేసినా, ఆ జాగలల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జనం మొత్తం కలిసికట్టుగ నిలబడి వాళ్ళను ఓడగొట్టాలె. అంతేకాకుంట, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) లక్ష్యం నెరవేరాలె అంటె, జనరల్ స్థానాలల్ల కూడ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులే నిలబడాలె. ముఖ్యంగ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యవ్వన బిడ్డలు (యువతీ యువకులు) ఊర్లల్ల పెద్ద ఎత్తున పోటీ జేసి, రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌కు తమ సత్తా జూపెట్టాలె అని కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు ఉద్ఘాటించిండు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) నాయకత్వంలోనే రాజ్యాధికారం సాధ్యమైతది అని ఆయన నొక్కి చెప్పిండు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భావన గారు, శివ వీర రెడ్డి గారు, కోట్ల వాసుదేవ్ గారు, చంద్రశేఖర్ గారు, జర్నలిస్ట్ సుదర్శన్ గౌడ్ గారు, సంఘీ శోభన్ గారు,టిఆర్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అపర తిరుపతి మల్దకల్ క్షేత్రం

– శ్రీ విశ్వ వల్లభ తీర్థులు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అపర తిరుపతిగా విలసిల్లుతున్నదనీ శ్రీమన్ మధ్వాచార్య పూల మహాసం స్థానం సోది రాజ మఠాధితులు పరమ పూజ్య శ్రీ శ్రీ విశ్వ వల్లభ తీర్థులు అన్నారు. గురువారం మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు భక్తులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులకు అనుగ్రహం చేసి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు స్వామీజీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు మధుసూదనాచారి రమేష్ అనిల్ పట్వారి శ్రీకాంత్ బాబు రావు రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్..



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 27 నవంబర్ 2025 చెన్నారావుపేట మండలం ఉప్పర పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త సమ్మెట రమ–బిక్షపతి కుమారుడు నగేష్–అంకిత వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటి చైర్మన్ పాలయి శ్రీనివాస్ . ఈ కార్యక్రమంలో చెన్నరావుపేట నర్సంపేట మండల అధ్యక్షులు సిద్దన రమేష్ , కత్తి కిరణ్ గౌడ్ , జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ , మండల ఉపాధ్యక్షులు మల్లా రెడ్డి , ఈర్యా నాయక్ , మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ , గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తిరుపతి రెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ , చెన్నారావుపేట శంకరం తండా పత్తి నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు కంది నారాయణ రెడ్డి , హనుమ నాయక్ , రవి నాయక్ , యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి , మురహరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తల్లి దివ్యాంగుల సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(నవంబర్ 27) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు తల్లి దివ్యంగుల సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి శంకర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు శంకర్ తెలిపారు.

# మాస శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి మన ప్రియతమ నాయకుడు, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే శ్రామికుడు విద్యా ,వైద్యం ,మౌలిక సదుపాయాలు కల్పించడంలో మిగతా నియోజకవర్గాల కంటే ముందున్న నాయకుడు, ప్రతిదినం ప్రజలతో మమేకమయ్యే గొప్ప వ్యక్తి, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది డాక్టర్లకు తయారుచేస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఉప్పల్ శాసన సభ్యులు శ్రీ బండారి లక్ష్మా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్ లో బీఆర్ఎస్ నాయకులు, షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం మేడ్చల్ అధ్యక్షులు, ఉప్పల్ నియోజకవర్గం మాల సంఘాల ఇంచార్జ్ (జె ఎ సి),చిలుకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యం లో చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజుకేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ మాజీ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్,అదుల్లా ,కొండల్ రెడ్డి దేవుళ్ళ పురుషోత్తం,కొంగర రాంచందర్ పోశెట్టి కృష్ణ, నక్క సుందర్, మాస దామోదర్, కొంద్ర లింగస్వామి, భర్తంకి బాబు, శ్యామ్,శేఖర్ యాదవ్,దేవుళ్ళమహేందర్, రామ్ బాబు,బన్నీ తదితరులు పాల్గొనడం జరిగినది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక)బిజేపీ నల్లగొండ జిల్లా కోశాధికారి కాసల జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి చరణ్య మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వం లో పని చేయుటకు ఎమెల్యే చూచన మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సత్యం, భూతరాజ్ ఆంజనేయులు, కట్టేకోల రామేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మీ విలువైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలి



దబ్బుటి శేఖర్ చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కులం మతం భేదం లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగ ఓటు హక్కును కల్పించింది ఈ యొక్క ఓటు హక్కును స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును ఐదు సంవత్సరాల పాలనలో పోలింగ్ బూత్ లోకి వెళ్ళిన తర్వాత ఒక్క నిమిషంలోనే తిరగవేస్తుంది కావున సమాజంలో ప్రజల సమస్యలపై అవగాహన గ్రామ అభివృద్ధికి సహకరించే వ్యక్తిని సరైన నిర్ణయం తీసుకొని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి సహకరించి ఓటు హక్కు కలిగి ఉన్న వారందరూ వినియోగించుకోవాలని జిల్లా ప్రజలందరికీ పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నాను



# పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఏకగ్రీవం

-పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం-చింతలకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం-గద్వాల జిల్లా కే.టి.దొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన 2రోజులకే కీలక పరిణామం చోటు చేసుకుంది. జోగులాంబ గద్వాల్ జిల్లా కేటీ దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామ సర్పంచ్ ఎన్నిక పూర్తయింది. పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు.ఈ గ్రామంలో సుమారుగా 2500 కి పైనే ఓటర్లు,12 వార్డులు ఉన్నాయి. అయితే, ఈ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని, అదే గ్రామానికి చెందిన కే రాజశేఖర్ ముందుకు వచ్చారు.దీంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీల కతీతంగా కే రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామనికి చెందిన వ్యక్తి..అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్ గా ఎన్నుకునట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. సర్పంచ్ గా ఎన్నికైన ఆయన ను పంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ పేర్కొన్నారు.

# పెద్దపల్లిలో బీజేపీ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి మార్గనిర్దేశంలో గురువారం క్యాంపు కార్యాలయంలో జరిగిన బీజేపీ వ్యూహరచనా సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. రామగుండం మాజీ ఎమ్మెల్యే కాజిపేట లింగయ్య, ధర్మపురి ఇంచార్జి కన్నం అంజయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీస అర్జునరావుతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నాయకులు మాట్లాడుతూ,, గ్రామస్థాయి నుంచి పార్టీ పునర్వ్యవస్థీకరణ కీలకం, ఇంటింటికి బీజేపీ సంక్షేమాలు చేరేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న “హర్ ఘర్ స్వదేశీ” ఉద్యమం దేశవ్యాప్త ప్రజా చైతన్యంగా మారిందని పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులు వాడటం ఆర్థిక బలపాటుతో పాటు దేశ స్వావలంబనకు బలమని చెప్పారు.రైతుల ప్రయోజనార్థం కేంద్రం తీసుకువచ్చిన ‘కపాస్ కిసాన్ యాప్’ వల్ల పత్తి కొనుగోళ్లలో పారదర్శకత పెరిగిందని, దళారుల జోక్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు. మార్చి వరకు ఎంఎస్పీకి కొనుగోలు కొనసాగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.మోదీ ప్రభుత్వ లేబర్ కోడ్స్ దేశ కార్మిక చట్టాల్లో చారిత్రాత్మక సంస్కరణగా నిలిచాయని గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేసి ప్రజల మద్దతుతో గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని విమర్శిస్తూ, కేంద్ర నిధులు గ్రామాల అభివృద్ధికి పారదర్శకంగా వినియోగించేందుకు బీజేపీ బలం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సమీక్షా సమావేశంలో పలువురు బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన మల్కాపురం విద్యార్థిని



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక)69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు యాదాద్రి జిల్లా మల్కాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 9వ తరగతి విద్యార్థిని యు. శ్రీజ తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక అయ్యారు. ఈమె 17వ తేదీ నుండి జార?ండ్ రాష్ట్రం లోని రాంచి లో జరిగే జాతీయస్థాయి అండర్ 17 తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టులో ఆడనుంది. ఇటీవల నవంబర్ 14, 15, 16 లలో నల్లగొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీజ ఉత్తమ ప్రదర్శన తో జాతీయ పోటీలకు ఎంపిక అయ్యింది. శ్రీజ ఎంపిక పట్ల మండల విద్యాధికారి గురవారావు, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భావన, హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతం నుండి తక్కువ వనరులతో, ఎంతో కృషితో జాతీయస్థాయి కి ఎంపికైన శ్రీజ కు ఆర్థిక ప్రోత్సాహంఅందించవలసిందిగా జిల్లాకు చెందిన క్రీడాభిమానులకు, శ్రీమంతులు, దాతలకు, నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# రాష్ట్రం లో విద్యావ్యవస్థను అభివృద్ధి చెయ్యడంలో విఫలమవు తున్న రాష్ట్ర ప్రభుత్వం

-జోగులాంబ గద్వాల జిల్లా జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సం ఘం నూతన కమిటీ ఎన్నికప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యారంగం సమస్యలపై చర్చిస్తూ..ఉస్మానియా యూనివర్సిటీ లో మెరిసిన విప్లవ కిరీటం జార్జి రెడ్డి అని అన్నారు. దేశ లౌకికత త్వాన్ని మంట కలిపి దేశ శాంతి భద్ర తలకు భంగం కలిగిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తూ మానవ విలు వలను మంట కలిపే కార్యక్రమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభు త్వలు ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తుంది.విప్లవం ద్వారా సోషలిజం సాధన జరిగినప్పుడే అసమానతలు దోపిడీ లేని సమసమాజం ఆవిర్భావం జరుగుతుందని భగత్ సింగ్, రాజ్గురు సుగుదేవులను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలు విద్యార్థులకుకేటాయించడంలో రాష్ట్రము లో దేశంలో శాస్త్రీయత లోపించి మళ్లీ ముడ నమ్మకాల వైపు విద్యార్థులు,ప్రజలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కళాశాల లో విద్యార్థులకు ఏండ్లు గడుస్తున్న మధ్యాహ్న భోజన పతకం అమలు చేయడం లేదన్నారు.అధ్యక్షులుస్టీఫెన్ సన్,ఉపాధ్యక్షులు శివానంద,ప్రధాన కార్యదర్శిరాజు,సహాయ కార్యదర్శిఇమనీయలు,కోశాధికారిదేవేంద్ర,కమిటీ సభ్యులుస్వాతి,ఉషారాణి,నవిత,తిమ్మప్ప,వినోద్, ప్రవీణ్,అనిల్,అశోక్,శివతేజ,శ్రీకాంత్,జనార్ధన్,రామాంజనేయులుఎన్నుకోవడం జరిగింది.

## ఓట్లు వేయ్యలేదని నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ సర్కార్.

# “ఎమ్మెల్యే పల్లాతో తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న తండావాసులు”



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ(నవంబర్27::మద్దూరు(దూల్మిట్ట)గత బిఆర్ఎస్ ప్రభుత్వం రామవరం నుండి కొండాపూర్ వరకు వయా శివాని తండా బీటీ రోడ్డు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు పూర్తి కావడం లేదని, దూల్మిట్ట మండలం, బెక్కల్ గ్రామ శివాని తండా ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయంపై తండావాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల పట్ల చిత్తశుద్ధి లేదని పక్కనే ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం లో సంబంధిత పలు పనులు జరుగుతున్నాయి కానీ జనగామ నియోజకవర్గంలో శివాలి తండలో ఎటువంటి పనులు జరగడం లేదంటూ తండావాసులు అన్నారు. అధికారం ఉన్నప్పటికీ ఎటువంటి పనులు జరగడం లేదంటే శివాని తండా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని నిర్లక్ష్యం చేస్తున్నారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై కంకర రోడ్డు పోసి మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్ ని అడిగితే తనకు బిల్లులు రావడంలేదని, తాము 20 శాతం కమిషన్లు ఇస్తామని అన్నప్పటికీ బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు వారి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మరి ఈ అధికార ప్రభుత్వం సంబంధిత బిల్లులను త్వరగా చెల్లిస్తే మా తండావాసుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరగతిన రోడ్లు వేసే ప్రయత్నం చేస్తామని కాంట్రాక్టర్ చెప్తున్నట్లు, తండా వాసులు వారి ఆవేదనను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి విన్నవించగా, వారు స్వయంగా అసెంబ్లీలో పలుమార్లు ఇట్టి విషయంపై చర్చించడం జరిగినప్పటికీ పూర్తి కాకపోవడం సరైనది కాదంటూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందంటే మాత్రం అది సరైనది కాదని శివాని తండా ప్రజలు విన్నవించుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికీ సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటున్నానని, మరి కొద్ది రోజుల్లో శివాలి తండా ప్రజల సమస్యలు తీర్చే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ మాజీ డైరెక్టర్ నల్లగొప్పుల రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ్చల్ రాములు, లకావత్ రాజు నాయక్, లకావత్ కిషన్ నాయక్, లకావత్ రెడ్డి నాయక్, మోహన్ నాయక్, నాగరాజు నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, గణేష్ నాయక్, రాజు నాయక్, సురేష్ నాయక్, నరేష్ నాయక్, తదితరులు తండావాసులు పాల్గొన్నారు.



# పల్లెల్లో “పంచాయతీ”సందడిషురూ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో దుమ్ముగూడెం మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. మొదటి విడతలోనే దుమ్ముగూడెం మండలంలోని 37 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో మండల అధికార యంత్రాంగం నిమగ్నమై ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా పలు రాజకీయ పార్టీలు సర్పంచ్, వార్డు మెంబర్ల ఎంపికపై కసరత్తు ప్రారంభించాయి. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో తొలి రోజు గురువారం మండలంలో 20 నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీనిలో భాగంగా 11 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు 12 నామినేషన్లు, 04 వార్డులకు 08 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, తాసిల్దార్ అశోక్ కుమార్, సీఐ వెంకటప్పయ్య, ఎంపీఓ వీరారెడ్డి, అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం28 నవంబర్ 2025

# వరి ధాన్యం కనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్27) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గ్రామాలలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పర్యటించారు ఈ సందర్భంగా పత్తిపాక గ్రామంలో వరి ధాన్యం కనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని చెల్లింపులు ఆలస్యం చేయరాదని వివరాలు వెంటనే నమోదు చేసి రైతులకు 48 గంటల్లోపు అకౌంట్లో డబ్బులు పడేలా చూడాలని ఐకెపి నిర్వాహకులకు సూచించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# -నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే.



గద్వాల జిల్లా కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ నందు నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సత్య నారాయణ స్వామి వారి దర్శించుకుని యజమానికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాయకులు ధర్మ నాయుడు, సంగాల నర్సింహులు, కొత్త గణేష్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో వున్న వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంతుక)చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన కొయ్యడ అంజయ్య గౌడ్ మృతి చెందారు, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దశదినకర్మ కార్యమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, గోపనబోయిన మహేష్ యాదవ్, పాశం రాజేష్ ముదిరాజ్, గోపన బోయిన లింగస్వామి తదితరులు పాల్గొన్నారు,

# నిరుపేద డయాలసిస్ రోగికి బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ చిరుసహాయం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని గౌరారం కేంద్రంగా గల అభాగ్యులకు అండగా నిలబడే బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నిరుపేద డయాలిసిస్ పేషెంట్ కి వైద్య ఖర్చుల నిమిత్తం 2000/-రూ ఫోన్ పే ద్వారా అందించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం,గుబ్బగుర్తి పోస్ట్,పెదరామాపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బాలమర్తి నాగుల్ మీరా (32)అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఇప్పటి వరకు అక్కడ ఇక్కడ అప్పులు చేసి వైద్యం అందించారు. వారానికి మూడు రోజులు డయాలిసిస్ చేయించుకోవాలి.రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. నాగుల్ మీరా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే వాడు.ఆరోగ్యం పూర్తిగా చెడి పోవడంతో ఇంటికే పరిమితం అయ్యాడు.తన భార్య సత్యవాణి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. యూట్యూబ్ లో బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ చేసిన సాయాలు చూసి చరవాణి ద్వారా నిర్వాహకులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన నిర్వాహకులు పూర్తి వాస్తవాలు తెలుసుకుని కుటుంబానికి ధైర్యం చెప్పి సభ్యులందరి తరపున వైద్య ఖర్చుల నిమిత్తం 2000/-రూ చిరు ఆర్థిక సాయం అందించడం జరిగింది. బిఎల్ఎఫ్ ఉపాధ్యక్షుడు కణితి రాజు మాట్లాడుతూ ఈ నిరుపేద కుటుంబానికి మానవత్వం గల దాతలు తోచినంత సాయం చేసి అండగా నిలబడండి అని దాతలకు పిలుపునిచ్చారు. సాయం పొందిన కుటుంబం బిఎల్ఎఫ్ గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సాయం చేయదలచిన దాతలు బాధిత కుటుంబం ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 7702422183 అనే నెంబర్ కి చేయవచ్చు.




# కాంగ్రెస్ , టిఆర్ఎస్ పార్టీ లకు ఓటు అడిగే హక్కే లేదు

– వీర శేఖర్ గౌడ్ నామినేషన్ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోన గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల లో భాగంగా వీర శేఖర్ గౌడ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు %ం%. రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ..గద్వాల జిల్లా లో 255 గ్రామ పంచాయతీ ల లో అత్యధికంగా బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తారని అన్నారు.గ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇచ్చింది లేదని అన్నారు.గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు ఓటు అడిగా హక్కు లేదని గతంలో గ్రామ పంచాయతీ లకు ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు.గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు, వైకుంఠధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగు దొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధుల తోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల సురేష్, మద్దెల బండ వీరన్న గౌడలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభ కనబరిచిన జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినిలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్27) : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి తెలంగాణ ఒలంపియాడ్ పరీక్షలో శాయంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న దీవెన మొదటి బహుమతి సాధించింది ఎడ్యు క్వాస్ట్ సీనియర్ విభాగంలో ఎండి రేష్మ మొదటి బహుమతి సాధించగా జూనియర్ విభాగంలో బి రుస్మిత ప్రథమ బహుమతి సాధించింది. నాలుగు బహుమతులకు గాను మూడు బహుమతులు పాఠశాల విద్యార్థులు సాధించారు. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శేఖర్ బాబుకు, బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల నుండి మరిన్ని బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు.



# నామినేషన్కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు లావణ్య.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/27మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ కొనసాగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గురువారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య అశ్వాపురం మండలంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రాంచంద్రపురం, మొండికుంట, నెల్లిపాక, మల్లిమడుగు, అశ్వాపురం, తురవారిగూడెం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకురాలు అభ్యర్థులు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలు, జతపరచిన అఫిడవిట్లు, ఖర్చుల వివరాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిస్థితులను పరిశీలించారు.వ్యయ పరిశీలకులు లావణ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు.అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించినట్లు అయితే గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆమె తెలిపారు.గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆమె సూచించారు.సర్పంచ్,వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు ముత్యాలరావు ఎండిఓ. సెక్రెటరీ మల్లేశం. తదితరులు పాల్గొన్నారు



## దీక్షా దివస్ పోస్టర్లను ఆవిష్కరించిన గద్వాల

# నియోజకవర్గబిఆర్ఎస్పార్టీఇంచారి

బాసు హనుమంతు నాయుడు గ- వి ఆర్ ఎస్ వి పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు- బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు కురవ పల్లయ్య గద్వాల పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోభారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ ( వి ఆర్ ఎస్ వి ) ల దీక్షా దివస్ పోస్టర్లను బి ఆర్ ఎస్ వి నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు గారు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మోనేష్,రజిని బాబు,మునిమౌర్య,గంగాధర్,అంజి,గోపి,రాము,నాగరాజు,రవి,రమేష్, మధు మరియు వి ఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ వార్డు స్థానాల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంటుక) వచ్చే నెలలో జరుగుతున్న అన్ని గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గాని లేదా వార్డు సభ్యులు లో నిలబడే వ్యక్తులు యువకులకు అవకాశం కనిపించాలని. యువతలో ప్రశ్నించే తత్వం మరియు గ్రామ అభివృద్ధిలో ప్రతి విషయంలో తెలివైన ఆలోచనలతో ముందుకు తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి ముందు వరుసలో మరియు గ్రామ యువత తలుచుకుంటే సాధించండి అంటూ ఏదీ ఉండదు కాబట్టి ఈ యొక్క విషయాన్ని ప్రతి ఒక్క ఓటరు గుర్తుచేసుకొని జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ వార్డు స్థాయి యువతకు అధిక సంఖ్యలో పట్టం కట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను



# విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

జగిత్యాల జిల్లా నవంబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా జిల్లా ప్రజా పరిషత్ మోడల్ స్కూల్ లో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వెల్ఫేర్ కార్యక్రమం కింద అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు స్వప్న, గౌతమి, హేమశ్రీ విద్యార్థులు, తల్లులు, కిశోర బాలికలకు బాల్య వివాహాల ప్రమాదాలు మరియు చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నష్టాలు చట్టపరమైన శిక్షలుబాల్య వివాహాలు ఆరోగ్యపరంగా, విద్యాపరంగా, సామాజికంగా తీవ్రమైన నష్టాలను కలిగిస్తాయి.చిన్నారుల వివాహాలు జరిగితే తల్లిదండ్రులు, వరుడు, పండితులు మరియు ఇతర సంబంధితులపై కఠిన శిక్షలు అమలవుతాయని చెప్పారు.చిన్నారులపై ఏదైనా హింస, వేధింపులు అనిపించినప్పుడు వెంటనే హెల్ప్ లైన్ సేవలను ఉపయోగించాలని సూచించారు.బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసి పని చేయాలని, బాలికల భవిష్యత్తు రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులు, తల్లులు బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సిబ్బంది స్వప్న, గౌతమి, హేమశ్రీ, పాఠశాల ప్రధాన అధ్యాపకులు వనిత, సూపర్వైజర్ జానకి, కస్తూరిబాగ్ పాఠశాల ఎస్.ఓ పద్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవిశంకర్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం రజిత, కార్యదర్శి రాజిరెడ్డి, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.అలాగే విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చదువుకున్న యువత రాజకీయ మార్పు కోసం ఓటు వేయండి...!



జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ ఆకుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగల రంజిత్ కుమార్ మాట్లా డుతూ..గ్రామాల్లో పక్క ఊరి నాయకుల పెత్తనం లేకుండా మీ నిర్ణయం ప్రకారం గ్రామ సేవకుడికి ఓటు వేయండి అని ఆయన అన్నారు.ఏకగ్రీవం పేరుతో నాయకులు గ్రామ దోపిడీని అరికట్టండి. అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఓటు వేయండి మీ లక్ష్యాలు మీరు నిర్వహిం చుకోండి, అలాగే గ్రామాన్ని నయవంచ నకు గురి చేసే నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి అని ఆయన గుర్తు చేశారు. అలాగే ఓటే మీ ఆయుధం - ఓటే మీ శక్తి. బానిసత్వానికి ఓటు వేయవద్దు నిజాయి తీకి ఓటు వేయండిమీ.. గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు.

# ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న..

## ఆశీర్వదించండి గ్రామానికి సేవ చేస్తా....



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** పోచన్నపేట గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీస్సులు ఉండాలని ప్రజా నాయకుడు సద్ది సోమిరెడ్డి అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం చిన్న మేనిపెస్టో రిలీజ్ చేశారు గెలిపిస్తే ప్రతి ఇంటికి నిత్యం నీటి సరఫరా చేస్తాను.రోడ్ల మరమ్మత్తులు కొత్త రహదారుల అభివృద్ధి దిశగా ప్రణాళిక.శుభ్రమైన గ్రామం - ప్రతి వీధిలో క్లీన్ / గ్రీన్స్వచ్ఛ - గ్రామం.పాఠశాలలు, విద్యార్థులకు ప్రత్యేక సహాయం.వృద్ధులకు, వికలాంగులకు సహాయ పథకాలు. గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహిత గ్రామం.సమస్యలు వెంటనే పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్ లైన్. పేద కుటుంబాల కోసం ప్రత్యేక సహాయ కార్యక్రమాలు.యువతకు ఉద్యోగ, క్రీడా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు.పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను అని తెలియజేశారు.

# కరెంట్ షాక్ తగిలి చెట్టిపోగు రాములు మృతి రోడ్డుపై

## బైఠాయించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులు





**ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు** చింతకాని మండలం నాగులవంచ రైల్వే కాలనీ గ్రామంలో కరెంట్ షాక్ తగిలి చెట్టిపోగు రాములు మృతి చెందారు. నాగులువంచ గ్రామంలో జగ్గమ్మ హెూటల్ దగ్గర అంబేద్కర్ సెంటర్ రహదారిపై రోడ్డుపై బైఠాయించిన మృతుడి కుటుంబసభ్యులు,గ్రామస్తులు బైటాయించడంతో ఎక్కడివి అక్కడే వాహనాలునిలిచిపోయాయి.గంట పాటు కిలోమీటర్ దూరంలో నిలిచిపోయిన వాహనాలు. వైరా సీఐ చింతకాని ఎస్ఐ వీరేందర్,బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న,చింతకాని పోలీస్ సిబ్బంది వెంటనే వచ్చిఆందోళన కారులను చదరగొట్టి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# సొంతం గూటికి చేరిన భక్కతట్ల యాదగిరి



చౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కిష్టయ్య మరియు గ్రామశాఖ అధ్యక్షులు ముద్దం రమేష్ ప్రధాన కార్యదర్శి చెంచల భరత్ సర్పంచ్ అభ్యర్థి భక్కతట్ల రాధిక శ్రీశైలం ఆధ్వర్యంలో సొంతగుటికి చేరిన మాజీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు భక్కతట్ల యాదగిరి ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భక్కతట్ల లింగస్వామి నార్లకొండ మల్లేష్ మాజీ కార్యదర్శి ఎర్ర శ్రీధర్ సీనియర్ నాయకులు చెంచల శివ తదితరులు పాల్గొన్నారు

# ఇనుగాలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (నవంబర్ 27)** :హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగురి బిక్షపతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గొట్టే రమేష్, సూదమల్ల కిషోర్, బొచ్చు రవి, బొచ్చు మోహన్, సూదమల్ల రమేష్, దేవు రమేష్ ,బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా..



**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం,**ఇటికాలపల్లి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన ఉద్యమంలో తాను చురుకుగా పాల్గొన్నానని జెరిపోతుల అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకూ వెళ్లి కేసులు నమోదయ్యాయని అయినా పోరాటం ఆపకుండా ఉద్యమం చేయడం జరిగిందని అన్నారు . గ్రామంలోనే ఉంటూ ప్రజలకు ఆనాటి నుండి ఇప్పటివరకు అందుబాటులో ఉండి, వార్డ్ మెంబర్గా పోటీ చేసి గెలిచి వార్డు అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసి స్వల్ప మెజార్టీతో గతంలో పరాజయం పొందడం జరిగిందని, గ్రామ ప్రజలు ఇప్పుడు ఆశీర్వదిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని వెల్లడించారు. ప్రజలు ఆశీర్వదిస్తే నే ప్రజాసేవ చేసే అవకాశం దక్కుతుందని, గ్రామ అభివృద్ధి కోసం పని చేయాలనే తన సంకల్పాన్ని తెలిపారు.



# ఇనుగాలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (నవంబర్ 27)** :హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గొట్టే రమేష్, సూదమల్ల కిషోర్, బొచ్చు రవి, బొచ్చు మోహన్, సూదమల్ల రమేష్, దేవు రమేష్ ,బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా పోటికి సిద్ధం

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు చొప్పరి కొమరయ్య ముదిరాజ్



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం,** పోచన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఓటు వేసి నన్ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చొప్పరి కొమురయ్య ముదిరాజ్ గ్రామ ప్రజలను కోరారు. గురువారం వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో పోచన్నపేట గ్రామం జనరల్ ప్రకటించడంతో గ్రామానికి సేవలు అందించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వారు కోరారు. గ్రామ ప్రజలు ఆలోచించాలని సూచించారు. గ్రామములో రోడ్లు, డ్రైనేజీ, మరుగుదొడ్లు, త్రాగునీరు విశాలమైన క్రీడా ప్రాంగణాల కోసం కృషి చేస్తానని వాగ్దానం చేశారు. అవకాశం ఇవ్వండి, అభివృద్ధిని సాధించండి. గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం...

## ఐదు గ్రామాలకు అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ







**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల,కార్యకర్తల,సమావేశంలో రాబోయే సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థులుగా లింగంపల్లి మద్దికుంట రాధ, మన్సాన్పల్లి శాకంపల్లిరవీందర్ రెడ్డి, గంగపురం జిల్లెల్ల భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డిపల్లి గ్రామంలోబంగారు రవి,పడమటి కేశపూర్ ఎర్రల్లో విజయ లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థులుగా నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎన్నికలలో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్య సమితి అధ్యక్షులు రమణారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి,మండల మాజీ రైతు సమన్వయస సమితి అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల పోరం మండలం మాజీ దూడల కనకయ్య,శశిధర్ రెడ్డి, సయ్యద్, జహంగీర్ , అజీమ్ ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు